
www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 2 అక్టోబర్ 2023

5


శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నెల్లూరు : రూరల్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపడమే తమ ప్రధాన లక్ష్యమని ఎంపిలు ఆదాల ప్రభాకర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం రూరల్ నియోజకవర్గం పరిధిలోని దొంతాలి గ్రామంలో పలు అభివద్ధి నిర్మాణ పనులకు వారు శంఖు స్థాపనలు చేశారు. వారు మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్నామన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తు న్నామని వివరించారు, సంక్షేమంతో పాటు అభివద్ధి పనులకు కూడా పెద్దపీట వేస్తున్నామన్నారు. నగర మేయర్ పొట్లూరి స్రవంతి , రూరల్ ఎంపీపీ బూడిద విజయకుమార్ ,నెల్లూరు విజయ చైర్మన్ కొండ్రెడ్డి విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నగర డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్, దొంతాలి ఎంపీటీసీ సభ్యులు చండి శంకరయ్య యాదవ్, గురువారెడ్డి ఉన్నారు.



మాట్లాడుతున్న ఎంపి 'వేమిరెడ్డి'

జిల్లా సమగ్రాభివృద్ధి కోరుతూ

నేటి నుంచి సిపిఎం పాదయాత్రలు

రామాయపట్నం నుంచి ప్రారంభం - నేడు నర్సింగరావు, రేపు 'విఎస్ఆర్' రాక

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

జిల్లా సమగ్రాభివృద్ధి కోసం సిపిఎం ఆధ్వర్యంలో నేటి నుంచి పాదయాత్రలు ప్రారంభం కానున్నాయి. నేటి ఉదయం గుడ్లూరు మండలం, రామాయపట్నం పోర్టును సందర్శిస్తుంది. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు ఈ పాదయాత్రలను ప్రారంభిస్తారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, ఈ పాదయాత్ర బృందానికి నాయకత్వం వహిస్తారు. నేడు ఉదయం 9.30 గంటలకు చేవూరులో సభ నిర్వహిస్తారు. 11 గంటలకు రావూరు, 11.40 నిమిషాలకు శాలిపేట, 12.30 గంటలకు కర్లపాలెం, 1.30 గంటలకు రామాయపట్నం



చేరుకుంటుంది. 3.30 అవులవారిపాలెం, 5.30 గంటలకు పట్టపుపాలెం, 5.30 రెడ్డిపాలెం, 6.30 గంటలకు చాకిచర్ల సిసినగర్ చేరుకుంటుంది. రాత్రికి చాకిచర్లలో బస చేస్తుంది. ప్రజా నాట్యమండలి కళాకారులతోపాటు నాయకులు ఈ బృందంలో పాల్గొంటారు. మంగళవారం ఉదయం సీతారామపురం మండలం, బసినేనిపల్లి గ్రామంలో రెండో జాతాను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ప్రారంభిస్తారు. 6వ తేదీన పొదలకూరు మండలం, ఇరువురులో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్ పాదయాత్రను ప్రారంభించనున్నారు. ఈ మూడు పాదయాత్ర బృందాలు 11 రోజులపాటు జిల్లాలోని పలు గ్రామాలను సందర్శించి ప్రజలతో మమేకమై ఈనెల 13న నెల్లూరు చేరుకుంటాయి. 13వ తేదీ సాయంత్రం 5 గంటలకు పాదయాత్ర ముగింపు సందర్భంగా నర్తకి సెంటర్లో సాయంత్రం 5 గంటలకు బహిరంగ సభ నిర్వహిస్తారు.

ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-నెల్లూరు: రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 80,000 ఉపాధ్యాయ పోస్టులను మెగా డిఎస్సి ద్వారా వెంటనే భర్తీ చేయాలని డివైఎఫ్ఐ నగర కార్యదర్శి నిరసింహా డిమాండ్ చేశారు. పాఠశాలలో అన్ని సబ్జెక్టులకు ఉపాధ్యాయులు లేక విద్యార్థులు నష్టపోతున్నారన్నారు. ఆదివారం స్థానిక బాలాజీనగర్ , గౌడ్ హాస్టల్ సెంటర్‌లోని యువతతో డివైఎఫ్ఐ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ కార్యదర్శిగా శేఖర్, అధ్యక్షుడిగా జీవ, కమిటీ సభ్యులుగా నాగేంద్ర, హరీష్, మహేష్,మరో 7మంది సభ్యులతో కమిటిని ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ నగర కార్యదర్శి బి.నరసింహ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలు పేరుతో రైతుల దగ్గర నుంచి బలవంతంగా లాక్కున్న వ్యవసాయ భూముల్లో వెంటనే పరిశ్రమ ఏర్పాటు చేయాలని ఆ పరిశ్రమల్లో స్థానిక యువతకు 75 శాతం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు.



మాట్లాడుతున్న డివైఎఫ్ఐ నాయకులు

ఆధునిక పరిశ్రమల నిర్మాణం చేపట్టాలి

సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ - పాదయాత్రల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లా సమగ్రాభివృద్ధికి ఆధునిక పరిశ్రమలను నెలకొల్పాలని సిపిఎం జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేటి నుంచి సిపిఎం పాదయాత్రలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆదివారం నగరంలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా నేతలు పాద యాత్రలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గతంలో జిల్లాలో సిపిఎం పాదయాత్రలు నిర్వహించిన సమయంలో అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిందన్నారు. ఆ సమస్యల్లో ముఖ్యంగా క్రిష్ణపట్నం పోర్టు, సోమశిల ప్రాజెక్టుకు సంబంధించిన కాలువ నిర్మాణ పనులకు సంబంధించినవన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి జిల్లా అభివృద్ధికి ఎటువంటి పనులు ప్రారం భించలేదన్నారు. గత ప్రభుత్వం ప్రారంభించిన పనులను పూర్తి చేయకుండా అర్ధాంతరంగా నిలిపివేసిందన్నారు. కేంద్రం రామాయపట్నం పోర్టు నిర్మాణ పనులకు నిధులు కేటాయించినప్పటికీ ఆ పనులు నత్తనడకన సాగుతున్నాయన్నారు. ఈ పోర్టుకు అనుసంధానంగా అనేక పరిశ్రమలు నిర్మించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాల్సిన ప్రభుత్వాలు ఆదిశగా ఆలోచన చేయలేదన్నారు. ఉలవపాడు ప్రాంతంలో మామిడి



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిపిఎం జిల్లా నేతలు

పంట సాగుబడి ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఈ ప్రాంతంలో జ్యూస్ పరిశ్రమ స్థాపించాలని ఆయన డిమాండ్ చేశారు. నగరంలో పెన్నానది పరీవాహక ప్రాంతంలో ఇసుక అక్రమంగా తోడివేయడంతో కరకట్టలు దెబ్బతిని వరదలు సంభవించిన సమయంలో ఆ ప్రాంతాలు వరద నీటిలో చిక్కుకుంటున్నాయన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం.మోహన్‌రావు మాట్లాడుతూ గతంలో సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ శాసనసభ్యులు జక్కా వెంకయ్య నేతృత్వంలో జిల్లా సమగ్రాభివృద్ధిని ఆకాంక్షిస్తూ క్రిష్ణపట్నం పోర్టు అభివృద్ధి చేయాలని, సీతారం సాగర్ ప్రాజెక్టు నిర్మించాలని పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమాల నిర్వహణతో కొన్ని సమస్యల పరిష్కారానికి పనులను ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ప్రస్తుతం జిల్లా భౌగోళిక పరిస్థితిలో మార్పు వచ్చిన తర్వాత క్రిష్ణపట్నం పోర్టు నిర్మాణం తర్వాత తరువాత రామాయపట్నం పోర్టు నిర్మాణ పనులు ప్రారంభించారన్నారు. జరిగిందన్నారు. ఆ పోర్టులకు అనుసంధానంగా పరిశ్రమల స్థాపన జరగలేదని, మెట్ట ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు తాగునీరు, సాగు నీరు సరఫరా కోసం ప్రాజెక్టు నిర్మాణం, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసి పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అందరికి అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమస్యలను ప్రభుత్వం పరిశీలించి పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పాదయాత్రలు చేస్తుందన్నారు. పాదయాత్రలు ముగిసిన అనంతరం నగరంలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు ప్రజలు, మేధావులు, ప్రజాసంఘాలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఐద్వా నాయకురాలు షేక్ మస్తాన్‌బి యువత మద్యానికి బానిసలు కావడంతో అనేక కుటుంబాలు చితికిపోతున్నాయన్నారు. పాదయాత్రలు నిర్వహించే సమయంలో గుర్తించిన సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తుందన్నారు. సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు టివివి ప్రసాద్, కె.అజయ్‌కుమార్,రైతు సంఘం నాయకులు పి.శ్రీరాములు, సిపిఎం నాయకులు జి.నాగేశ్వరరావు ఉన్నార.

బీమా నగదు అందజేత

ప్రజాశక్తి-కందకూరు : బిలాల్ నగర్ సచివాలయం, దూబగుంట క్లస్టర్ పరిధిలోని గహ సారథి చదలవాడ కోటేశ్వరరావు శనివారం మతి చెందారు. వారి కుటుంబానికి వైయస్సార్ భీమా కింద ఆదివారం కుమారుడు చదలవాడ విల్సన్ కు సచివాలయం కన్వీనర్ పల్నాటి చెన్నయ్య ,వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు ,వాలంటీర్ ఫయాజ్ తక్షణమే స్పందించి మట్టి ఖర్చులు కోసం పది వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. కుటుంబ పెద్ద ను కోల్పోయిన మతుని కుటుంబానికి వైఎస్ఆర్ బీమా త్వరితగతిన అందే విధంగా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.



ధర్నాను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు జీవిత బీమా కార్యాలయ ఆవరణలో ఎల్ఐసి ఎఓఐ సర్వసభ్య సమావేశం ఆదివారం జరిగింది. ఏజెంట్ల సంఘం డివిజన్ నాయకులు, బ్రాంచి మేనేజర్ కాంతారావుపాల్గొని ప్రసంగించారు. ఈనెల 9వ తేదీన తలపెట్టిన జోనల్ ఆఫీస్ ధర్నా జయప్రదం చేయాల్సిన ఆవశ్యకత గురించి వారు వివరించారు. నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా వరప్రసాదరావు, మధుసూదన్ తిరిగి ఎన్నికయ్యారు. నెల్లూరు డివిజన్ నాయకులు శివయ్య, నర్సింగరావు,వెంకట్రావు పరిశీలకులుగా వ్యవహరించారు.



కందుకూరులో...

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

తోటపల్లిగూడూరు : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్న ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ఏక్ తారిఖ్ .. ఏక్ ఘంటా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని మండల పరిషత్ అభివద్ధి అధికారి కన్నం హేమలత, పంచాయితీ రాజ్, రూరల్ డెవలప్మెంట్ విస్తరణ అధికారి నారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని పేడూరు పంచాయితీలో చెత్త నుండి సంపద కేంద్రం వద్ద స్వచ్ఛత హి సేవ కార్యక్రమం లో భాగంగా ఏక్ తారీక్ – ఏక్ గంటా కార్యక్రమం క్రింద మొక్కలు నాటడం, పరిసరాల పరిశుభ్రత మరియు శ్రమదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడారు. ఒక్క గంటపాటు పర్యాటక ప్రదేశాలు, బస్టాండ్‌లు, పాఠశాలలు, కళాశాలలు, ఆరోగ్య సంస్థల సమీపంలోని వ్యర్థాలను తొలగించారు. పంచాయితీ కార్యదర్శి, ప్రజా ప్రతినిధులు, గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కందకూరు : కందుకూరు పొగాకు బోర్డు వేలం కేంద్రం 26 ,27 ఆధ్వర్యంలో స్వచ్ఛత సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం శ్రమదానం, మానవ హారం, స్వచత రాలీ వంటివి చేపట్టారు. జాతి పిత మహాత్మా గాంధీకి నివాళులు అర్పించారు. ప్రతి ఒక్కరూ ఒక గంటసేపు వారి సమయాన్ని దేశ శుభ్రతకు కేటాయించి మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ స్వాతి, వారి సిబ్బంది రెండు వేలం కేంద్రాల అధికారులు ,సిబ్బంది ఉన్నారు.


గుడ్లూరు : ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ కార్యాలయాల దగ్గర శ్రమదా నం ద్వారా వీధులు శుభ్రం చేశారు. అక్టోబర్ ఒకటో తారీకున గంటసేపు శ్రమదానం చేయాలని ప్రభుత్వ లక్ష్యాన్ని ఆదివారం ఉదయం 10 గంటల సమయంలో అధికారులు పరిసరాలు శుభ్రం చేశారు మండల పరిషత్తు కార్యాలయము తాసిల్దార్ కార్యాలయం ఎంఇఒ కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

నెల్లూరు : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా స్వచ్ఛతను పాటించడాన్ని అలవాటుగా చేసుకుంటే జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలను సాధించగలమని పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నగర పాలక సంస్థ మేయర్ స్రవంతి లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్దేశించిన "స్వచ్ఛతా హీ సేవా" కార్యక్రమాన్ని నగర పాలక సంస్థ అన్ని డివిజనుల్లో ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా శ్రమదానం ద్వారా వివిధ ప్రాంతాలలో స్థానిక పరిసరాలను శుభ్రం చేసి పారిశుధ్య నిర్వహణ పనులను చేపట్టారు. కమిషనర్ వికాస్ మర్మత్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కో ఆప్షన్ సభ్యులు, కార్పొరేటర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు ఉన్నారు. స్వచ్ఛత కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని నెల్లూరు జిల్లా వినియోగదారుల కోర్టు న్యాయమూర్తి జింకా రెడ్డి శేఖర్ అన్నారు. దేశ వ్యాప్తంగా చేపట్టిన స్వచ్ఛత కోసం ఒక గంట శ్రమదానం లో భాగంగా ఆదివారం సులభ్ ఇంటర్నేషనల్ సర్వీస్ ఆర్గనైజేషన్ నెల్లూరు యూనిట్ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణంలో చెత్తను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. కోర్టు సిబ్బంది, సులభ్ ఇంటర్నేషనల్ సంస్థ యూనిట్ ఇంఛార్జి నవీన్ ఉన్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధి కోరుతూ పాదయాత్ర : సిపిఎం

ప్రజాశక్తి-కందుకూరు

నెల్లూరు జిల్లా సమగ్రాభివద్ధి సాధన కోసం నేటి నుంచి 13వ తేదీ వరకు సిపిఎం ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య తెలిపారు. ఈ పాదయాత్రకు సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ నాయకత్వం వహిస్తారని తెలిపారు. సిపిఎం పాద యాత్రకు సంబంధించిన కరపత్రాలను ఆదివారం కందుకూరు సుందరయ్య భవన్ లో నియోజకవర్గ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. కొత్తగా నెల్లూరు జిల్లాలో కలిసిన కందుకూరు నియోజకవర్గం అన్నీ రంగాలలో అభివద్ధి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముప్పరాజు కోటయ్య పేర్కొన్నారు. కందుకూరు నియోజకవర్గంలో అన్యాక్రాంతమైన భూములను ఎస్సీ ఎస్టీల తిరిగి వారికే స్వాధీనం చేయాలని కోరారు. చిన్న పవని విత్తన క్షేత్ర భూములను 545 ఎకరాలు పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఉలవపాడు నుండి చుట్టుగుంట మీదగా కందుకూరు వరకుఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణం చేయాలని కోరారు. గుడ్లూరు,కందుకూరు పట్టణాలలో రోడ్ల విస్తరణ చేయాలని కోరారు. సోమశిల ప్రాజెక్టు నుండి రాళ్లపాడు వచ్చే నీటి కాలువను వెడల్పు చేసి 1.5 టీఎంసీల నీటిని విడుదల చేయాలని కోరారు. రాళ్లపాడు ప్రాజెక్టు ఉత్తరకాలను పొడిగించి వలేటివారిపాలెం మండలంలోని అన్ని చెరువులను ప్రాజెక్టు నీటితో నింపాలని, రైతులను ఆదుకోవాలని కోరారు. కందుకూరు పట్టణంలోని వెంకటాద్రిపాలెం రైతుల సాగులో ఉన్న 999 ఎకరాల భూమికి పట్టాలు ఇచ్చి హక్కును కల్పించాలని కోరారు. ఉలవపాడు మండలంలోని గిరిజన కాలనీలకు కనీస సౌకర్యాలైన మంచినీళ్లు, సిమెంట్ రోడ్లు సైడ్ కాలవలు వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. పాదయాత్ర ఈ సమస్యలన్నింటిపై ప్రస్తావన చేస్తామని ముప్పరాజు కోట పేర్కొన్నారు. సిపిఎం కందుకూరు గుడ్లూరు ఉలవపాడు మండల కార్యదర్శులు ఎస్ ఏ గౌస్, జి వెంకటేశ్వర్లు,జీవీబీ కుమార్, కందు కూరు పట్టణ నాయకులు దాసరి రామ్మూర్తి, డి ఎం రాయుడు తదితరులు ఉన్నారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

ఉలవపాడు : నెల్లూరు జిల్లా సమగ్రాభివృద్ధి కోరుతూ నేడు ప్రారంభం కానున్న సిపిఎం సిపిఎం పాదయాత్ర 3న ఉలవపాడు మండల కేంద్రంలో పర్యటిస్తుందని సిపిఎం ఉలవపాడు మండల కార్యదర్శి జీవీబీకుమార్ తెలిపారు ఈ పాదయాత్రలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా కార్యదర్శి అల్లాడి గోపాల్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కే. రెహనా బేగం, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎస్.కె. మస్తాన్‌బితోపాటు కందుకూరు నియోజకవర్గం సిపిఎం నాయకులు ముప్పరాజు కోటయ్య ,జి వెంకటేశ్వర్లు, గౌస్ మున్వర్ సుల్తానా పాల్గొంటారన్నారు.

చంద్రబాబుకు మద్దతుగా కొనసాగుతున్న దీక్షలు

ప్రజాశక్తి-కందుకూరు

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అభివద్ధిని గాలికొదిలేసి అరాచక పాలన కొనసాగిస్తున్నారని టిడిపి నేతలు విమర్శించారు. చంద్రబాబు నాయుడుకు మద్దతుగా కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం 19వ రోజు కొనసాగాయి. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావుతో పాటు పలువురు ముఖ్య నేతలు దీక్షలో పాల్గొన్నారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పై, వైసీపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. చంద్రబాబు నాయుడును అరెస్టు చేసిన తీరును ఖండిస్తూ, ఆయనను ఇబ్బంది పెట్టడానికి స్కిల్ డెవలప్మెంట్ అంశంలో ఏదేదో జరిగిపోయినట్లు అబద్దాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, పార్టీ నాయకులు నాదెళ్ల వెంకట సుబ్బారావు, గోచిపాతల మోషే, గొల్ల సుధాకర్, రావూరి రామకోటయ్య, బొద్దులూరి కొండలరావు, ఈదర సుధాకర్, ఉట్లపల్లి మాధవరావు ఉన్నారు.



కందుకూరులో...

చంద్రబాబుకు మద్దతు కోరుతూ

నారా చంద్రబాబునాయుడుకు మద్దతు తెలపాలని కోరుతూ కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు కోరారు. పార్టీ పిలుపుమేరకు బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా కందుకూరు పట్టణంలోని సింహాద్రి నగర్ లో రెండవ రోజు ఆదివారం ఆయన ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతిపక్ష నేతలను టార్గెట్ చేయడం, బెదిరింపులకు లొంగకపోతే కేసులు పెట్టడం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అలవాటైందన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, స్థానిక నాయకులు కల్లూరి వెంకటేశ్వర్లు, దామా రాంబాబు, ఉప్పుటూరి విష్ణు, పొన్నగంటి వెంకట్రావు, దివి శీను, శ్రీరామ గిరిమూర్తి, ద్రాక్షాయణి, నాయకులు చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, గోచిపాతల మోషే ఉన్నారు.

రవాణా రంగ కార్మికులకు

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-కందుకూరు

ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కందుకూరు పట్టణంలో జిల్లా ప్రచార జాత అంబేద్కర్ బొమ్మ సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జాతాను ప్రారంభించారు. ఈ జాతాలో ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా నాయకులు కె సురేష్, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు అంబేద్కర్ విగ్రహానికి జోహార్లు అర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి కె సురేష్ మాట్లాడారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, సామాజిక భద్రత చట్టాన్ని ఏర్పాటు చేయాలని, రవాణా రంగ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ ఎంవి యాక్ట్ ప్రయోజనాలను చట్టపరిధిలోకి తీసుకొని రావాలని కోరారు. మోటర్ వెహికల్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని, ఆర్టీసీలను రక్షించాలని గణనీయంగా పెంచిన చార్జీలు తగ్గించాలని, ఉబర్ ఓలా రాపిడో కంపెనీలకు ప్రత్యాయంగా కేంద్ర ప్రభుత్వం వ్యాప్ ను అభివద్ధి చేసి నిర్వహించాలని, తదితర డిమాండ్ల సాధన కోసం జిల్లావ్యాప్తంగా ప్రచార జాత జరుగుతుం దన్నారు. అక్టోబరు 6న చలో విజయవాడ ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కారు స్టాండ్ వద్ద యూనియన్ నాయకులు వై హరిబాబు, జండాని ఊపి ప్రచార జాతాన్ని ప్రారంభించారు. కందుకూరు పట్టణంలో ఉన్న ఆటో స్టాండ్లు లారీ స్టాండ్లు ప్రచార జాత ఉద్దేశాన్ని జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం వి రాజు మాట్లాడారు. అనంతరం పట్టణంలో ఉన్న ఆటో స్టాండ్ లందు విజయవాడలో జరిగే మహాధర్నాన్ని కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడారు. కందుకూరు పట్టణం నుండి ప్రచార జాత బయలుదేరింది. ఈ కార్యక్రమంలో టాటా మ్యాజిక్ జిల్లా నాయకులు కె సుధాకర్ ,ఎం సురేష్ , ఎస్కే శాన్వాస్ ,సుధాకర్ ,ఉప్పు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు .సిఐటియు కందుకూరు పట్టణ ఎస్ఎ గౌస్ ఉన్నారు.



మాట్లాడుతున్న జిల్లా నాయకుడు సురేష్

జాతీయ స్థాయి పర్వతారోహణకు

'ప్రకాశం' విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి-కందుకూరు : ఎన్‌సిసి గ్రూప్ హెడ్ క్వాటర్స్ గుంటూర్ గ్రూప్ ఆధ్వర్యంలో ఈనెల 26న నిర్వహించిన ఆల్ ఇండియా పర్వత ఆరోహణ శిక్షణ క్యాంప్ ఎంపి కలో ప్రకాశం ఇంజిరింగ్ కాలేజీ విద్యార్థిని పి. సౌజన్య ఎంపిక య్యారు.(అర్‌సిటిసి) సెలక్షన్ లో గుంటూరు గ్రూపు అండర్ లోవున్న మొత్తం10 బెటాలియన్స్ ఎన్‌సిసి క్యాడెట్స్ పాల్గొనగా అందులో 34(ఎ) బెటాలియన్ ఎన్‌సిసి ఆధ్వర్యంలో ఉన్న 185 కాయ్ ఎన్‌సిసి ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ఎన్‌సిసి విద్యార్థిని పి.సౌజన్య సీనియర్ విభాగంలో ఎంపికయ్యారని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 9వ తేదీ నుండి 20వ తేదీ వరకు మధ్యప్రదేశ్లో గ్వాలియర్ లో జరిగే ఆల్ ఇండియా పర్వత ఆరోహణ శిక్షణలో పాల్గొనాల్సి ఉంటుంది. ఇందులో దేశం మొత్తం మీద 9 డైరెక్ట్ రేట్స్ 153 మంది ఎన్‌సిసి క్యాడెట్స్ పాల్గొన నున్నారు. అందులో ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థి సౌజన్య ఒకరు కావడం హర్షదాయకమని ఎన్‌సిసి ఆఫీసర్లు హిమాంష, సంతోష్ వెల్లడించారు.



పి. సౌజన్య

యూనివర్శిటీ సాధనే లక్ష్యం : కంచర్ల

ప్రజాశక్తి-కందుకూరు : ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ అటానమస్ హోదా సాధించినట్లేనని, త్వరలో యూనివర్సిటీ స్థాయికి తీసుకెళ్లడమే తమ లక్ష్యమని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య, కోశాధికారి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ వెల్లడించారు. అటానమస్ హోదా సాధన నేపథ్యంలో ఆదివారం జరిగిన వెల్ విషర్స్, స్నేహితులు, సిబ్బంది గెట్ టుగెదర్ లో వారి లక్ష్యాన్ని ప్రకటించారు. కాలేజీ స్థాపన సంకల్పాల సాధనలో పలు మైలురాళ్లు దాటి విజయయం సాధించామన్నారు. ఫలితంగా ఈనాడు ప్రపంచంలో పలు దేశాలలో ప్రకాశం విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలలో అలరారు తున్నారన్నారు. అకడమిక్స్ లో సమర్థత వంతులుగా తీర్చి దిద్దేందుకు నిపుణుల కమిటీని రూపొంది స్తున్నామన్నారు. సభాధ్యక్షులు, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్. రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం కోసం, నాలెడ్జి పెరుగుదలకు యాజమాన్యం అందిస్తున్న సహకారం ఎనలేనిదని వివరించారు. టెక్నికల్ డైరెక్టరు డాక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ కరస్పాండెంట్ రెండు దశాబ్దాల నిరంతర శ్రమ ప్రకాశం విజయదోహదానికి కారణమన్నారు. సెంట్రల్ బ్యాంక్ పూర్వ డైరెక్టరు జి.అయ్యన్న, మద్దిపాడు మండల పూర్వ అధ్యక్షులు నాగేశ్వరరావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ జి.రాఘవ, జి.కళ్యాణ్, డాక్టర్ మల్లి కార్జున రావు పాల్గొన్నారు. కందుకూరు లోని పలు విద్యాసంస్థల యాజమాన్యం, అధ్యాపకులు కూడా హాజర య్యారు. కాలేజీ ఎఒ వి.హరిబాబు, అకడమిక్ చైర్మన్, సహాయ చైర్మన్ ఎస్.ఎన్. మీరావళి, జి .ప్రసా దులు, సిఎస్ఇ హెచ్ఒడి ఎం.ఎం. రాయుడు, ఎన్.మాధవరావు, డాక్టర్ దస్తగిరి, డాక్టర్ పావని,ఇసిఇ ఐసి హెచ్ఒడి జి.సురేష్, మెకానికల్ హెచ్ఒడి డాక్టర్ జి.పున్నారావు, డాక్టర్ సింగయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కంచర్ల రామయ్య

జాతాకు ఘన స్వాగతం

ప్రజాశక్తి-గుడ్లూరు : ఆల్ ఇండియా రోడ్డు రవాణా కార్మికుల హక్కుల పరిరక్షణ కోరుతూకందుకూరు నుంచి గుడ్లూరు వచ్చిన జీవు జాతాకు గుడ్లూరులో ఆటో వర్కర్స్ యూనియన్ సభ్యులు, సిఐటియు మండల కార్యదర్శి కే వెంకయ్య ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. మండల ఆటో వర్కర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



వృద్ధుల దినోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు

సమాజ పురోగతిలో కీలక పాత్ర పోషించిన సీనియర్ సిటిజెన్లను గౌరవించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ తెలిపారు. అంతర్జాతీయ వయో వద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు నగర పాలక సంస్థ పరిధిలోని 80 సంవత్సరాల వయసు పైబడిన పౌరులను స్థానిక మూలాపేట ఈ.ఎస్.ఆర్.ఎమ్ ఉన్నత పాఠశాల, బాలాజీ నగర్ కాంతమ్మ ఆశ్రమంలో నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఆదివారంసన్మానించారు. ఏ.ఈ.ఆర్.ఓ లు దేవీ కుమారి, నిర్మలానంద బాబా, ఈ.డి.టి మాధవి, సుపర్వైజర్లు, బి.ఎల్.ఓ లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధులు కేవీ చలమయ్యకును కూడా సత్కరించారు.

గ్రంథాలయంలో తనిఖీ

ప్రజాశక్తి-ఉలవపాడు : మండల కేంద్రం మైన ఉలవపాడులో శాఖా గ్రంథాలయాన్ని ఆదివారం ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదిలక్ష్మి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె 2022- 23 సంవత్సర వార్షిక రికార్డులను తనిఖీ నిర్వహించారు. గ్రంథా లయ రికార్డులు, పరిసరాలను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ గ్రంథాలయ అభివద్ధికి పలు సూచనలు సలహాలు అందజేశారు. గ్రంథాలయాలు ఎక్కువ శాతం ధరావతు సభ్యులు చేర్చాలన్నారు. విద్యార్థి విద్యార్థులతో చదవటం మాకు ఇష్టం అనే కార్యక్రమాన్ని తప్పకుండా నిర్వహించాలని కోరారు. పంచాయతీల ద్వారా వచ్చే చెస్ బకాయిలను వసూలు చేయాలన్నారు. గ్రంథపాలకుడు డి కోటేశ్వరరావు ఉన్నారు.

విధులు బహిష్కరిస్తామని కార్మికుల వినతి

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి పంచాయతీ కార్మికులకు రావాల్సిన వేతన బకాయిలపై చర్యలు లేకపోవడంతో సోమవారం నుంచి విధులు బహిష్కరిస్తున్నట్లు ఆదివారం సర్పంచ్ సామాజ్యంకు కార్మికులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో డిఎల్‌పిఒకు వినతిపత్రం అందజేసినా చర్యలు చేపట్టలేదన్నారు. అందువల్ల సోమవారం విధులు బహిష్కరణలో భాగంగా పంచాయతీలో పనిచేస్తున్న వివిధ రకాల కార్మికులు అందరూ విధులను బహిష్కరిస్తున్నామని తెలిపారు. తమకు రావాల్సిన వేతనాలు చెల్లించిన వెంటనే విధులకు హాజరవుతామని తెలిపారు. అంతవరకు విధులకు వచ్చే ప్రసక్తే లేదని, వీటిపై సంబంధిత అధికారులు స్పందించి కార్మికుల కుటుంబాలకు అండగా నిలవాలని వారు కోరారు. పట్టణ ప్రజలు కార్మిక కుటుంబ పరిస్థితులను గుర్తించి కార్మికులకు అండగా నిలవాలన్నారు.

వైద్య శిబిరంలో కాకర్ల పరిశీలన



ప్రజాశక్తి-ఉదయగిరి : కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత నియోజకవర్గ టిడిపి నాయకులు కాకర్ల సురేష్ నూతన వధూవరులను ఆశీర్వదించి పెళ్లికానుకగా రూ.10వేలను అందజేశారు. అనంతరం దుత్తలూరు మండలంలోని బ్రహ్మేశ్వరం గ్రామంలో చేజర్ల పెంచలరెడ్డి ఇంటి వద్ద ఏర్పాటు చేసిన సంజీవని ఆరోగ్య రథం ద్వారా అనారోగ్య సమస్యలు ఉన్న గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో షేక్.ఖాజావలీ, మల్లినేని పవన్, సర్పంచ్ మీసాల సుబ్బరాయుడు, సురే వెంకటేశ్వర్లు, చేజర్ల పెంచలరెడ్డి,సురే రమణారెడ్డి, దుగ్గినబోయిన కొండయ్య, కరణం రమేష్, పరిమి ప్రతాప్ పాల్గొన్నారు.

'శ్రీ చైతన్య'లో రక్త నిర్ధారణ పరీక్ష

ప్రజాశక్తి-కావలి : కావలి శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవ సందర్భంగా బ్లడ్‌గ్రూపింగ్ పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవి ప్రకాష్ పాల్గొని విద్యార్థులకు రక్తదానం ఆవశ్యకతను తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పి.జానకి రామ్ మాట్లాడుతూ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ద్వారా ఈ కార్యక్రమాలను నిర్వహించడం చాలా అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్స్ పి.వి.రావు, రవికాంత్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.వి.సాయితేజ, ఫిజికల్ డైరెక్టర్ తిరుపాల్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మూడు సంవత్సరాలుగా సేవలు

ప్రజాశక్తి-కావలి : అన్నదానం, విద్యాదానం, రక్తదానం లక్ష్యాలుగా గత మూడు సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు "సనాతన అరుణాచల కేశవం చారిటబుల్ ట్రస్ట్" అధ్యక్షులు సైదాపేట బాలాజీ తెలిపారు. ఆదివారం రెడ్‌క్రాస్ భవనంలో ఆ సంస్థ మూడవ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులను జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ పొట్లూరి వెంకటరావు, ప్రభుత్వ ఖాజీ డాక్టర్ సయ్యద్ ఖలీల్ అహ్మద్, రెడ్‌క్రాస్ ప్రతినిధులు డి రవిప్రకాష్, దామిశెట్టి సుధీర్ నాయుడు, పలుసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

మహిళలకు చీరలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : కావలి ఆర్‌టిసి డిపోకు పడమటి వైపున ఉన్న బెయేర్షిబా చర్చిలో ఆదివారం కాపు, బలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 30 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు తోట వెంకటశేషయ్య మాట్లాడుతూ కాపు బలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పేద విద్యార్థులు 80శాతం మార్కులు సాధించిన వారికీ ఉపకార వేతనాలు అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు నున్నా సచ్చితానందం, అలహరి నాగేశ్వరరావు, యాదాల హరిబాబు, కొండవీటి నరసయ్య, పసుపులేటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

జాతీయ రక్తదాన దినోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-కావలి : స్వచ్ఛంద రక్తదానం సాటి మనిషిపై ప్రేమకు, దయార్ద్ర హృదయానికి చిహ్నమని రెడ్‌క్రాస్ జిల్లా వైస్‌చైర్మన్ దామిశెట్టి సుధీర్ నాయుడు పేర్కొన్నారు. ఆదివారం రెడ్‌క్రాస్ భవనంలో జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాలను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. భారతదేశంలో రక్తమార్పిడి చికిత్స పితామహులు డాక్టర్ జయగోపాల్ జోలీ చిత్రపటానికి పూలమాల సమర్పించారు. ఈ సందర్భంగా కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్ మాట్లాడుతూ డాక్టర్ జయగోపాల్ జోలీ జయంతి నుండి జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినంగా ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు పాటిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఖాజీ, మదీనా మస్జీద్ నిర్వాహకులు డాక్టర్ సయ్యద్ ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ ప్రతీ సేవాసంస్థ రక్తదానాన్ని ప్రోత్సాహించాలన్నారు. కావలి రెడ్‌క్రాస్ కోశాధికారి కలికి శ్రీహరి రెడ్డి, రెడ్‌క్రాస్ పోషక సభ్యులు బుర్లా రఘు కుమార్ రెడ్డి, ఓరుగంటి వెంకటేశ్వర్లు, కొండాపురం రెడ్‌క్రాస్ కన్వీనర్ తాడికొండ నవీన్, జూనియర్ రెడ్‌క్రాస్ కన్వీనర్ ఎవి హనుమకుమార్, యూత్ రెడ్‌క్రాస్ కన్వీనర్ పి వి సాయితేజ, టీం సేవియర్స్ అధ్యక్షుడు ప్రణీత్, కీర్తిప్రియ, మనీష్, రమణ్, సుందర్, మనీష్ పాల్గొన్నారు.

'అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం'



ప్రజాశక్తి-కావలి : పట్టణంలోని శ్రీనివాసం కల్యాణ మండపంలో ఆదివారం అంతర్జా తీయ వయోవృద్ధుల దినోత్సవం నిర్వహించారు. సాహిత్య పరమైన పాటలపోటీలను కావలి ఘంటశాల ఎస్ రామ చంద్రయ్య, క్లబ్ కార్యనిర్వాహక సభ్యురాలు టి.విద్యావతి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ముందుగా సంయుక్త నృత్య కళాశాల నాట్యగురువు లిఖిత ఆధ్వర్యంలో గణేసుని స్తుతిస్తూ సామూహిక నృత్య ప్రదర్శన జరిగింది. అనంతరం సభాకార్యక్రమం లిఖిత శిష్యురాండ్ర ఆధ్వర్యంలో స్వాగత నృత్యం ప్రదర్శించారు. సభకు ఎల్డర్స్ క్లబ్ అధ్యక్షులు జెబిఎమ్ నాయుడు అధ్యక్షత వహించారు. గౌరవాధ్యక్షులు దుగ్గిశెట్టి బాలయ్య వేదికపైకి అతిథులను ఆహ్వానించారు. సి.శారద వందన సమర్పణతో సభాకార్యక్రమం పూర్తైంది. కార్యక్రమంలో ఆర్‌డిఒ వి.కె.శీనానాయక్, మాజీ మున్సిపల్ ఛైర్మన్, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎన్.ప్రభాకర నాయుడు, విశ్రాంత తహశీల్దారు బత్తల కొండయ్య, తహశీల్దారు మాధవరెడ్డి, క్లబ్ గౌరవాధ్యక్షుడు దుగ్గిశెట్టి.బాలయ్య, గ్రంధి.వెంకయ్య, క్లబ్ ఉపాధ్యక్షులు కె.గోపాలకృష్ణ, సి.శారద, ట్రెజరర్ విద్యాసాగరరావు, ఈసీ సభ్యురాలు విద్యావతి, ఇతర సభ్యులు రావి కోటిరెడ్డి, లలిత, అన్నపూర్ణమ్మ, విట్స్ కాలేజ్ ఫ్యాకల్టీ అరుణ, గాయకుడు మాధవరావు పాల్గొన్నారు.

అర్హులందరికీ పెన్షన్



ప్రజాశక్తి-బిట్రగుంట : అర్హులైన ప్రతి ఒక్క పేదవాడికి పెన్షన్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని నాగులవరం సీనియర్ వైసిపి నాయకులు మల్లారెడ్డి పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి పెన్షన్ పథకం కార్యక్రమాన్ని ఆదివారం బోగోలు మండలం నాగులవరం గ్రామంలో సచివాలయ కన్వీనర్ పాపన్న , సీనియర్ నాయకులు మల్లారెడ్డి పెన్షన్ దారులకు అందజేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ టిడిపి పాలనలో పది పెన్షన్లు మంజూరు అయితే వాటిని పార్టీ కుటుంబ సభ్యులకు, పదివేల రూపాయలు డబ్బులు ఇచ్చిన వారికి మాత్రమే పెన్షన్ పథకం లభించేదని తెలిపారు.

పోలీస్ వాహనాన్ని ఢీ కొన్న లారీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఏలూరులో పోలీసు శిక్షణ పూర్తి చేసుకుని తిరిగి సొంత స్థలాలకు వస్తున్న క్రమంలో ఆగి ఉన్న పోలీసు వాహనాన్ని వెనుక నుంచి వస్తున్న లారీ ఢీకొనడంతో ఇద్దరు ఎస్ఐలు, వాహనం డ్రైవర్ గాయపడిన సంఘటన ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఎఎస్‌పేట ఎస్ఐ నరేష్, మర్రిపాడు ఎస్ఐ విశ్వనాథరెడ్డిలు ఏలూరులో పోలీసు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. తిరిగి వారి స్టేషన్లకు చేరుకునే క్రమంలో నెల్లూరులో ట్రైన్ దిగి పోలీస్ జీప్‌లో ఆత్మకూరుకు వస్తున్నారు. ఈ క్రమంలో మున్సిపల్ పరిధిలోని వెంకట్రావుపల్లి సమీపంలో నెల్లూరు-ముంబై జాతీయ రహదారిపై బాబా వద్ద జీపును ఆపి ఉన్న క్రమంలో వెనుకనే వేగంగా వస్తున్న లారీ పోలీస్ వాహనాన్ని ఢీ కొట్టింది. దాంతో వాహనం పక్కనే ఉన్న చెట్లల్లోకి దూసుకుపోయింది. ఇద్దరు ఎస్ఐలతో పాటు డ్రైవర్ రమణకు గాయాలయ్యాయి. వెంటనే వారిని ఆత్మకూరులోని ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. ఎఎస్‌పేట ఎస్ఐ నరేష్‌కు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం నెల్లూరు ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న సిఐ జి.వేణు ఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-వరికుంటపాడు : ఆటో - బైక్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని ఇస్కపల్లి ఎన్‌బి కాలనీ మార్గం మధ్యలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. ఉదయగిరి మండలం దుర్గంపల్లికి చెందిన బకీరు కళ్యాణ్ ఉదయగిరి నుండి వరికుంటపాడు మండలం విరువూరులో ఓ విహానికి వెళుండగా ఇసుకపల్లి ఎన్‌బి కాలనీ సమీపంలో వెనుక వస్తున్న ఆటో ఢీకొంది. ఈ ఘటనలో కళ్యాణ్‌కి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి హుటాహుటిన 108కి సమాచారం అందించటంతో చికిత్స నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం నెల్లూరు వైద్యశాలకు తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

బైక్ బోల్తా వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని ధర్మవరంలో ఆదివారం మధ్యాహ్నం రెండు బైకులు ఢీకొనడంతో ఉదయగిరి మండలం కిష్టంపల్లికి చెందిన జక్కం చెన్నకేశవులుకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకెళ్తే.. చెన్నకేశవులు పామూరు నుండి పెద్దిరెడ్డిపల్లి వైపు స్వగ్రామానికి వెళుతుండగా మద్యం మత్తులో ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొనడంతో చెన్నకేశవులకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం పామూరు వైద్యశాలకు తరలించారు. ఘటనపై పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు రాలేదు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం

హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి.వెంకటరమణ



ముఖాముఖి

ప్రజాశక్తి-నెల్లూరు

షాపింగ్ మాల్స్‌లో కొనుగోలు చేస్తున్న ప్రతీ వస్తువుకు తయారు చేసిన తేదీ, ఎక్స్‌పైరీ తేదీ ఉంటుంది. వాటిని పరిశీలించి వినియోగదారులు కొనుగోలు చేసే విధంగా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి.వెంకటరమణ పేర్కొన్నారు. భోజన ప్రియులు హోటళ్లలో తినే పదార్థాలను ఒకటికి రెండుసార్లు పరిశీలించి తీసుకోవాలన్నారు. ముఖ్యంగా మాంసం, చికెన్ వంటివి కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. మరిన్ని విషయాలు ఆయన మాటల్లోనే..

ప్రశ్న. నగరంలో ఇష్టానుసారంగా చెడిపోయిన, బూజుపట్టిన మాంసం విక్రయాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. కొన్ని హోటళ్లలో ముందు రోజు వండి విక్రయించగా మిగిలిపోయిన మాంసం, చికెన్ కూరలను ఫ్రిజ్‌లో భద్రపరిచి తిరిగి మరుసటి రోజు విక్రయాలు జరుగుతున్నాయి. వీటిని అరికట్టేందుకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు..?

జవాబు. గతంలో కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న సమయంలో ఈ సమస్యపై వినియోగదారుల నుంచి ఫిర్యాదులు రావడంతో మాంసం విక్రయాలపై, హోటల్స్‌పై ఆకస్మిక తనిఖీలు చేశాం. ఆ సమయంలో చెడిపోయిన మాంసం, చికెన్ పదార్థాలను చెన్నయ్ వంటి నగరానికి తరలించి విక్రయిస్తున్న ముఠాను అదుపులోకి తీసుకున్నాం. చెడి పోయిన మాంసం, చికెన్ విక్రయిస్తున్నట్లు వినియోగదారులు గుర్తించిన వెంటనే సమాచారం అందజేయాలి. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతాం. వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు, పోలీసుల సహకారంతో దాడులు చేసి చెడిపోయిన మాంసం ఉత్పత్తులను విక్రయిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ప్రజల ఆరోగ్య పరిరక్షణ తమ లక్ష్యం.

ప్రశ్న. నగరంలో ప్లాస్టిక్ వినియోగం అధికంగా ఉంది. ముఖ్యంగా క్యారీ బ్యాగ్‌లు, డిస్పోజల్ గ్లాసులు, వినియోగం రోజు రోజుకు ఎక్కువైపోతున్నాయి. వీటిని వినియోగం వల్ల పర్యావరణం పూర్తిగా దెబ్బతింటుంది. వీటి నివారణకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు..?

జవాబు. ప్లాస్టిక్ వస్తువుల వినియోగం వల్ల పర్యావరణం దెబ్బతింటుంది. 50 మైక్రాన్ కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్ వస్తువులపై నిషేధం విధించాం. ప్లాస్టిక్ నగరంలోని పలు దుకాణాలపై దాడులు నిర్వహించి క్యారీబ్యాగులు వినియోగిస్తున్న వారిపై కేసులు నమోదు చేశాం. కేంద్ర ప్రభుత్వ సూచన మేరకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను మార్కెట్‌లో విక్రయించకుండా కఠినమైన చర్యలు తీసుకున్నాం. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలు పూర్తిగా అవగాహన కలిగి ఉండాలి. ప్రజల్లో చైతన్యం వస్తే ఈ ప్లాస్టిక్ మహమ్మారిని నియంత్రించడం సాధ్యం కాదు. ఏదేమైనా కార్పొరేషన్ అధికారులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల విక్రయంపై పూర్తిగా నిషేధం విధించింది. క్యారీ బ్యాగులు, డిస్పోజల్ గ్లాసులు వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు తిరిగి ఆకస్మిక దాడులు నిర్వహించేందుకు పక్కా ప్రణాళిక రూపొందించుకుంటున్నాం. తిరిగి కార్పొరేషన్ అధికారులు దాడులు చేయడం అనేది రోజువారీ విధుల్లో ఒకటిగా రూపొందించుకుంటున్నాం. క్యారీబ్యాగుల వినియోగం వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించి గుడ్డ సంచులు వాడే విధంగా చైతన్య పరిచేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

ప్రశ్న. నగరపాలక సంస్థ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్దేశించిన "స్వచ్ఛతా హీ సేవా" కార్యక్రమాన్ని ఏ తరహాలో నిర్వహిస్తుంది. దివిజన్లలో నిర్వహణ చేయడం పరిశుభ్రత ఏ విధమైన కార్యాచరణ రూపొందించుకుంది..?

జవాబు. పరిసరాల పరిశుభ్రతతోనే గాంధీజీ ఆశయ సాధన సాధ్యమవుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్దేశించిన "స్వచ్ఛతా హీ సేవా" కార్యక్రమాన్ని నగర పాలక సంస్థ అన్ని డివిజన్లలో నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రమదానం ద్వారా వివిధ ప్రాంతాలలో స్థానిక పరిసరాలను శుభ్రం చేసి పారిశుధ్య నిర్వహణ పనులను ఇప్పటికే ప్రారంభించాం. స్థానిక జరుగుమల్లు దేవలయం స్వర్ణాల చెరువు గణేష్ ఘాట్ ప్రాంతంలో పరిసరాల పరిశుభ్రత ప్రాధాన్యమిస్తూ వ్యర్థాల నుంచి పర్యావరణాన్ని కాపాడేందుకు శ్రీకారం చుట్టాం. ప్రజలు ప్రతిఒక్కరూ తమ వంతు సహకారం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పరిశుభ్రత ద్వారా అభివృద్ధి అణా ఆశయంతో నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజనుల్లో వీధులను చిమ్మడం, డ్రెయిన్ కాలువల్లో పూడికతీత పనులు చేపట్టడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు చేస్తుంది.

భవ్యశ్రీ కి న్యాయం చేయాలి

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలో ఆదివారం భవ్యశ్రీకి మద్దతుగా వడ్డెర సంఘం ఆధ్వర్యంలో భారీ మద్దతు ర్యాలీ చేపట్టారు. చిత్తూరు జిల్లా, పెనుమూరు గ్రామంలో సెప్టెంబరు 17న కనిపించకుండా పోయిన భవ్యశ్రీ (16) 4 రోజుల తరువాత విగతజీవిగా పాడుబడ్డ బావిలో శవమై తేలింది. గణేష్ నిమజ్జనంలో భాగంగా విగ్రహాన్ని బావి వద్దకు తీసుకువెళ్లగా బావిలో భవ్యశ్రీ మృతదేహం లభ్యమైంది. భవ్యశ్రీ మృతదేహం అనుమానాస్పద స్థితిలో ఉండడం చూస్తే గుండు చేయించి, కళ్లు పీకి, అత్యాచారం చేసి బావిలో పడవేసుంటారని ఊరి జనాలు భావిస్తున్నారు. ఇంత జరుగుతున్నా భవ్యశ్రీ తరఫున మాట్లాడే నాయకులు ఒక్కరు కూడా లేక పోవడం బాధాకరమని తెలిపారు. వడ్డెర కులానికి చెందిన భవ్యశ్రీ కి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షుడు గుంజి గోపి, ప్రధాన కార్యదర్శి గుంజి నరేష్, కావలి నియోజకవర్గ అధ్యక్షుడు చల్లా లక్ష్మీరావు, తదితరులు పాల్గొన్నారు.

నాయకులతో ఎంఎల్ఎ సమీక్ష

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

స్థానిక వైసిపి కార్యాలయంలో ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి కార్యకర్తలు నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా లక్ష పదకొండు వేల గడపలు నేటి 3వ తేదికి మైపాడులో ముగియనుందని తెలిపారు. అనంతరం చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడుతూ చంద్రబాబు ప్రజల సొమ్మును దోచుకున్నారన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ చెర్లో సతీష్ రెడ్డి, చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న టిడిపి రిలే దీక్షలు

ప్రజాశక్తి-కావలి : చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా స్థానిక టిడిపి పార్టీ కార్యాలయం వద్ద ఆదివారం నియోజకవర్గ స్థాయిలోని టిడిపి పార్టీ కుటుంబ సభ్యులతో 18వ రోజు రిలే నిరాహార దీక్షలు ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును 23 రోజులుగా జైలులో ఉంచారని, తాము 18 రోజులుగా శాంతియుతంగా ఈ రిలే నిరాహార దీక్షలను చేపడుతున్నామని తెలిపారు. కక్ష సాధింపుతోనే ఈ ప్రభుత్వం వ్యవహరించడం దుర్మార్గమన్నారు. ప్రతిఒక్కరూ చంద్రబాబును అరెస్టు చేసిన విధానాన్ని ఖండిస్తున్నారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి కావాలని చంద్రబాబుపై పగబట్టి జైలుకు పంపారనే భావన ప్రజల్లో ఉందన్నారు. ముఖ్యమంత్రి చేతగాని పరిపాలనను, సైకో మనస్తత్వాన్ని గమనిస్తున్న ప్రజలు, రాబోయే ఎన్నికల్లో బుద్ధిచెప్పడం ఖాయమన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్.మస్తాన్, తటవర్తి వాసు, ఆత్మకూరి నాగరాజు, మంచాల ప్రసాద్, గొట్టిపాటి రాము, నేలపాటి మాల్యాద్రి, పి.రమేష్, ఎన్.శ్రీనివాసులు, నూతలపాటి శాంతి కుమార్, గుత్తికొండ కిషోర్ బాబు, అద్దంకి వెంకటేశ్వర్లు ఆచారి, రఫీ, పల్లపుకుమార్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-కోవూరు : అక్రమ కేసులు చంద్రబాబుపై పెట్టి 20 రోజులు కావస్తుందని రాష్ట్రంలో టిడిపి నాయకులు అనేక చోట్ల దీక్షలు నిరసనలు తెలుపుతున్నారని టిడిపి సీనియర్ నాయకులు తిరుమూరు అశోక్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం రిలే నిరాహార దీక్షలో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును అధికార పార్టీ కుట్రతోనే అరెస్ట్ చెయ్యడంపై రాష్ట్ర ప్రజల్లో సానుభూతి టిడిపిపై పెరిగిందన్నారు. చంద్రబాబు శాంతియుతంగా అందరూ ఉండాలని ప్రతిసారి కార్యకర్తలకు పిలుపునిచ్చే వారన్నారు. నిరంకుశ పాలనలో ప్రతిపక్ష టిడిపిని పూర్తిగా అణచివేయాలని అంచెలంచెలుగా బాబుపై అక్రమ కేసులు పెట్టించడంలో జగన్ పాత్ర ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఇంతా మల్లారెడ్డి, పోతిరెడ్డి పాలెం ఎంపిటిసి యద్దలపూడి నాగరాజు, మాజీ సర్పంచ్ అంగిరేకుల కృష్ణ ప్రసాద్, మాజీ ఎంపిటిసి తిరుమూరు రవీంద్రారెడ్డి, మాజీ కోఆప్షన్ జహంగీర్, షేక్ వహీద్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-కలిగిరి : అధికారం పోతే సజ్జల రామకృష్ణారెడ్డిని ఎవరూ పట్టించు కోరని మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావు హెచ్చరించారు. ఆదివారం రావులకొల్లులో సీతాలమ్మ గుడిలో 101 టెంకాయలు కొట్టి నల్లబెల్లున్లతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికి తిరిగి బాబుతో నేను కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మరకలేని వ్యక్తి అని కావాలననే వైసిపి నేతలు వారికి అంటిన అవినీతి బురదను అందరికీ రుద్దాలన్న ఉద్దేశంతోనే చంద్రబాబు నాయుడును స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో ఇరికించారని ఆయన తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం చాలా ఉందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంగాప నాయుడు, ఎపినాపి సర్పంచ్ వరప్రసాద్, గంగిరెడ్డిపాలెం సర్పంచ్ మాధవ, మండల అధ్యక్షుడు బిజ్జం కృష్ణారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు చాగంటి జయరామిరెడ్డి, రాష్ట్ర రైతు అధ్యక్షులు బివి రామారావు, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి పెరిచర్ల సుబ్బారావు, బాబు, వుసా మాల్యాద్రి, కల్లూరు చంద్రమౌళి, గంజాం రాఘవేంద్ర, బోగ్గవరపు వేణు, తదితరులు పాల్గొన్నారు.



పాదయాత్ర కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి

సిపిఎం పార్టీ చేపట్టే పాదయాత్రను విజయవంతం చేయాలని ఆదివారం రైతు సంఘ నాయకులు కాకు వెంకటయ్య కరపత్రాలను పంపిణీ చేశారు. మండల పరిధిలోని కుర్రపల్లి కాశీనాయన సెంటర్ దుకాణ యాజమానులకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 3వ తేదీ ఉదయం 10 గంటలకు బసినేనిపల్లి నుంచి నెల్లూరు వరకు పాదయాత్ర బయల్దేరుతుందన్నారు. ఈ పాదయాత్రను సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రారంభిస్తారన్నారు. కార్యకర్తలు సానుభూతిపరులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీతారాంపురం మండల కార్యదర్శి కోడె రమణయ్య, మండల కమిటీ సభ్యులున్నారు.

పాదయాత్ర వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



పాదయాత్ర వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-కావలి రూరల్

నెల్లూరు జిల్లా సమగ్ర అభివృద్ధి సాధనకు సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం నుండి పాదయాత్రలు ప్రారంభం కానున్న సందర్భంగా అందుకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆదివారం సిపిఎం ఆఫీసులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ ఈ పాదయాత్రను రామాయపట్నం పోర్టు దగ్గర సిఐటియు రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు ప్రారంభిస్తారని తెలిపారు. ఈ పాదయాత్ర 11 రోజులు అనేక మండలాలు పలు గ్రామాలు తిరిగి 13వ తేదీ నెల్లూరుకు చేరుకొని నర్తకి సెంటర్ వద్ద జరిగే బహిరంగ సభతో ముగిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పట్టణాలు గ్రామాలను అభివృద్ధి చేయడంలో రాష్ట్రానికి రావాల్సిన విభజన హామీలను తీసుకొని రావడంలో పూర్తిగా విఫలమైందని తెలిపారు. రాష్ట్రానికి ప్రధానమంత్రి ఇచ్చిన విభజన హామీలు, కొత్త పరిశ్రమలను తీసుకొని రావడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వానికి కీలుబొమ్మలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా మన ముఖ్యమంత్రి, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణ అమలు చేస్తూ ప్రజలపై భారాలను మోపుతున్నారన్నారు. జిల్లాలో మూతపడిన పరిశ్రమలను తెరిపించాలని సాగు, తాగునీరు అందించాలని పట్టణాలలో గ్రామాల్లో ప్రజలకు ఉన్న సమస్యలను పరిష్కరించాలని పట్టణాలు మరియు పల్లెలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, కరెంటు ఛార్జీలను ఈ పాదయాత్ర సందర్భంగా ప్రజలకు వివరిస్తామని తెలిపారు. ఈ పాదయాత్రల ద్వారా ప్రజలను చైతన్యం చేసి ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న ఈ రెండు ప్రభుత్వాలకు ప్రజా పోరాటాల ద్వారా తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పసుపులేటి తిరుపాలు, భోగిశెట్టి కిష్టయ్య, పి పెంచల నరసింహ, ఎస్‌కె అమీర్ భాషా, కే చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

కావలికి చేరిన ప్రచార జీపుజాతా



మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-కావలి రూరల్

ట్రాన్స్‌పోర్ట్ రంగంలో పనిచేసే కార్మికులు, ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ప్రచార జీపు జాతా ఆదివారం కావలి పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా తుమ్మలపెంట రోడ్డు ఆటోస్టాండ్ దగ్గర ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పి.సురేష్ మాట్లాడుతూ రవాణా రంగంలో పనిచేసే కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. జిఒ 21 ఉపసంహరించుకొని, పెంచిన త్రైమాసిక ఆర్‌టిఒ చలానా ఛార్జీలను తగ్గించాలన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలన్నారు. ఆటో కార్మికులపై విధిస్తున్న పోలీస్ ఈ చలానాలు రద్దు చేయాలని ఆర్‌టిఎ చలానాలను జరిమానాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా రంగ కార్మికుల హక్కులను ప్రయోజనాలను కాపాడాలని తెలిపారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ 6వ తేదీన దేశవ్యాప్తంగా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎఐఆర్‌టిడబ్ల్యూఎఫ్) తరపున 6న విజయవాడలో జరిగే మహాధర్నాకు ఆటో కార్మికులు, ట్రాన్స్‌పోర్ట్ రంగంలో పనిచేసే కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 2019 సంవత్సరంలో మోటార్ వెహికల్ సవరణ చట్టాన్ని తీసుకొచ్చి కార్మిక రంగంపై విపరీతమైన భారం మోపిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక పాలన సాగిస్తున్నదని అనేక కార్మిక చట్టాలను మార్పు చేస్తూ కార్మిక రంగాన్ని దెబ్బతీస్తుందని తీవ్రంగా విమర్శించారు. ట్రాన్స్‌పోర్ట్ రంగంలో పనిచేసే కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను కొనసాగించాలని, తద్వారా హక్కులను సాధించుకోవాలని సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎన్ వి రాజు, జిల్లా కమిటీ సభ్యులు షాన్‌వాజ్, సుధాకర్, ఎన్ సురేష్, పురుషోత్తం, సిఐటియు నాయకులు ఎస్‌కె అమీర్‌భాషా, భోగిశెట్టి కిష్టయ్య, కార్మికులున్నారు.

నేడు జర్నలిస్టులు నిరసన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

గాంధీ జయంతి సందర్భంగా సోమవారం ఉదయం 10 గంటలకు జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ ఐజెయు పిలుపు మేరకు ఎపి యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్‌ల నెల్లూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆత్మకూరులో నియోజవర్గ స్థాయి నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎపిడబ్ల్యూజె జిల్లా ఉపాధ్యక్షుడు సోమ వెంకటసుబ్బయ్య తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని ఆత్మకూరు మున్సిపాలిటీ, ఆత్మకూరు, అనంత సాగరం, చేజర్ల, సంగం, మర్రిపాడు, ఎఎస్‌పేట మండలాల్లోని ప్రింట్, ఎల్రక్ట్రానిక్, యూట్యూబ్ వర్కింగ్ జర్నలిస్టు సోదరులు అందరూ తప్పకుండా ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

బాధితులకు ఎంఎల్ఎ పరామర్శ



ప్రజాశక్తి-కావలి రూరల్

మండలం లోని కొత్తపల్లి గ్రామంలో ఇటీవల గణేష్ నిమజ్జనం సందర్భంగా బాణసంచా పేలి గాయాలైన బాధితులను ఆదివారం ఎంఎల్ఎ దంపతులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి, ఆదిలక్ష్మి పరామర్శించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా జరిగిన అపశృతిలో బాణసంచా పేలి గాయాల పాలైన నలుగురు చిన్నారులు మధు వర్షిత, హిమ(11) బిందు(12), జాహ్నవి(13), నీహారిక(11) క్రిష్ణ మోహన్ (25)లను వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. వారి యోగ క్షేమాలను తెలుసుకొని వారందరికీ ధైర్యం చెప్పి వ్యక్తిగతంగా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరంగా మీకు అన్ని విధాలుగా బాధితులను ఆదుకుంటామని హామీనిచ్చారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ దంపతులకు కొత్తపల్లి గ్రామ సర్పంచ్ చిమ్మిలి శ్రీహరి నాయుడు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చిమ్మిలి అంకబాబు, చిమ్మిలి కృష్ణయ్య, యర్రా మల్యాద్రి, విజయబాబు, రామారావు, వెంకయ్య, చెంచునాయుడు, సుబ్బరాయుడు, శేషగిరి, రమణయ్య, వేణు, రామా, శ్రీకాంత్, గంగాదర్, చిన మాలి నాయకులు పాల్గొన్నారు.

జనసేనలో చేరికలు

ప్రజాశక్తి-కావలి

స్థానిక 18వ వార్డు ప్రజలు జనసేన పార్టీ ఆశయాలకు, పవన్ కళ్యాణ్ ఆదర్శాలు నచ్చి, కావలి నియోజకవర్గం ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ ఆధ్వర్యంలో ఆదివారం 100మంది జనసేన కండువాలు కప్పుకుని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్‌కు 18వ వార్డ్ మహిళలు హారతులు ఇచ్చి, స్వాగతం పలికి ర్యాలీగా సభాస్థలికి వెళ్లి, అక్కడి ప్రజలకు పార్టీ కండువాలు కప్పి, పార్టీలో చేర్చుకున్నారు. అళహరి సుధాకర్ మాట్లాడుతూ కావలిని కనకపట్నం చేస్తానని రెండుసార్లు ఎంఎల్ఎగా గెలిచిన ప్రతాప్ రెడ్డి ఒక్క పనికూడా చెయ్యలేదన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పొబ్బా సాయివిఠల్, సమ్మును వెంకట సుబ్బయ్య, సుధీర్, మన్నెపల్లి రిశికేష్, ఆలా శ్రీనాథ్, జాని, రాజు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ జనసేన పార్టీకే ఓటువేసి ఈ వైసిపి నాయకుల ఆరచకాలను అరికడదామని పిలుపునిచ్చారు.

పలుచోట్ల 'స్వచ్ఛత' ర్యాలీలు



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని కాశీనాయన ఆశ్రమం ప్రాంగణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకట రమణమ్మ, మున్సిపల్ కమిషనర్ బి.నాగేశ్వర రావు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు వారు చీపురు పట్టి చెత్తను ఊడ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ బి.నాగేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో స్వచ్ఛతను పాటించాలని, అందరూ కలిసి బాపూజీ కలలను సాకారం చేద్దామన్నారు. పరిసరాలు శుభ్రత లేకుండా ప్రజలు ఆరోగ్యంగా ఉండటం సాధ్యం కాదని, స్వచ్ఛ భారతను మరింత ముందుకు తీసుకెళ్లాలని తద్వారా రోగాల వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ప్రసాద్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండల పరిషత్ కార్యాలయంలో "ఏక్ తారీఖ్ - ఏక్ గంట" కార్యక్రమంలో భాగంగా కార్యాలయ ప్రాంగణంలో అధికారులు చేతుల్లో చీపురులు చేతబట్టి మండల పరిషత్ కార్యాలయ ఆవరణాన్ని ఊడ్చి, చెత్తాచెదారాన్ని తొలగించారు. అనంతరం ప్రజలకు అవగాహన కల్పించేందుకు సిబ్బందితో కలసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఎస్.శ్రీదేవి, ఇఒపిఆర్‌డి పెంచల్ వీరేంద్ర, ఎఒ పి.వెంకటేశ్వర రావు, జూనియర్ అసిస్టెంట్ వి నాగరాజు, పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్, ఎంపిపి దర్గుంట శేశోఖ, దర్గుంట వెంకయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : జూనియర్ సివిల్ కోర్ట్ ఆవరణం మేకపాటి రాజమోహన్ రెడ్డి డిగ్రీ కళాశాల ఆవరణలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం ప్రధానమంత్రి మోడీ పిలుపుమేరకు పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి, మేకపాటి రాజమోహన్ రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది, ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులతో కలిసి స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఆకుల నరసింహారెడ్డి, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-మర్రిపాడు : గాంధీ జయంతి పురస్కరించు కుని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు స్థానిక కస్తూర్బా బాలికల కళాశాలలో ఆదివారం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో టీచర్లు, విద్యార్థినులు, సిబ్బంది అందరూ కలిసి కళాశాల ఆవరణంలో ఉన్న కాగితాలు, పిచ్చి మొక్కలను తొలగించారు. ప్రతిఒక్కరూ పర్యావరణ పరిరక్షణ నడుం బిగించాలన్నారు. పరిశుభ్రత ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. ప్రతిఒక్కరూ పరిశుభ్రత పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. అలాగే ప్రతిఒక్కరూ బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. స్వచ్ఛతాహి సేవా స్ఫూర్తిని అందరూ కొనసాగించాలని ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి సూచించారు. కార్యక్రమంలో టీచర్లు, విద్యార్థులు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ (చేజర్ల) : స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని చేజర్ల గ్రామపంచాయతీ, మండల కార్యాలయ ఆవరణంలో ఆదివారం 'ఏక్ తారీఖ్ - ఏక్ గంట' శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి విజయభాస్కర్ రెడ్డి చీపురుపట్టి చెత్తను ఊడ్చి శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు శుభ్రత లేకుండా ప్రజలు ఆరోగ్యంగా ఉండటం సాధ్యం కాదన్నారు. పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుంటే రోగాల వ్యాప్తిని అరికట్టవచ్చన్నారు. చేజర్ల సర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లు, ఇన్‌ఛార్జి ఇఒపిఆర్‌డి రామయ్య, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, హరిత, రాయబారులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-నెల్లూరు : 10వ ఆంధ్ర నావెల్ యూనిట్ ఎన్‌సిసి నెల్లూరు లెఫ్టినెంట్ కమాండింగ్ ఆఫీసర్ వినయ్ రామచంద్రన్ ఆదేశాల మేరకు ఆదివారం కెఎన్ఆర్ పాఠశాలలో సెకండ్ ఆఫీసర్ గుండాల నరేంద్రబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి పిలుపు మేరకు "ఏక్ తారీఖ్ - ఏక్ గంట (శ్రమదాన్)" కార్యక్రమంలో భాగంగా పాఠశాల నుంచి కొరెంట్ ఆఫీస్ కోడలి మెయిన్ రోడ్డు వద్ద ఉన్న మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు స్వచ్ఛతాహి సేవా ర్యాలీ నిర్వహించామన్నారు. అనంతరం పటేల్ విగ్రహం చుట్టూ ఉన్న చెత్తా చెదారాలను ఏపుగా పెరిగిన పచ్చగడ్డిని తొలగించి ఆ విగ్రహం చుట్టూ ఉన్న ప్రాంతాన్ని ఎన్‌సిసి కేడెట్ల ఆధ్వర్యంలో శ్రమదానంతో పరిశుభ్రపరచారు. ఏక్ తారీఖ్ - ఏక్ గంట శ్రమదాన్ కార్యక్రమం ప్రధానమైన ఉద్దేశం అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ముందస్తుగా మనమిచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. వాతావరణ కాలుష్యం నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని, విద్యుత్ శక్తిని పొదుపుగా వాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం ప్రకాష్ రావు, 10వ ఆంధ్ర నేవెల్ యూనిట్ ఎన్‌సిసి కేడెట్లు విరివిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వారిని అభినందించారు.